



కాశ్మీర్ బొకే యొక్క అవ్యక్త మధుర సౌరభాలకు వశులై పోండి. మీ మేను నేర్పు, మీకు ఊరట గూర్చి, మిమ్ము చల్లగా, ఉల్లాసవంతంగా ఉంచగల, పూరేకుల వలే మృదువైన, సౌందర్య సాధకమైన టాల్కు. సౌమ్యముగా అంటిపెట్టుకొనియుండే దాని వినూత్న సుమ సౌరభం గంటల తరబడి అవ్యక్తంగా మిమ్ముల నావరించి యుంటుంది.




**క్రొత్త సర్వశ్రేష్ఠమైన సుమసౌరభముల సమ్మోహనకరమైన సమ్మేళనం!**

CB.G.24 TEL


# మూగహృదయాలు

ఏమో! నేనేం చేస్తున్నాను ఆమెక ఆనందంకోసం ?.........

**రాజు :**

ఏమిటీ కోపం నాకు ? రాధని ఎంత బాధపెడుతున్నానో ఈ కోపంతో! రాధ అంటే నాకు పిచ్చి అని, రాధ ఎప్పుడూ నవ్వుతూ, ఆనందంగా ఉండాలని నాకు ఉంటుందని రాధకు తెలుసా? ఆఁ! తెలుస్తుంది! బాగా తెలుస్తుంది! ఇలా అస్తమానూ కోపంతో చిర్రుబుర్రులాడుతూ వుండే ఇంకా బాగా తెలుస్తుంది. నవ్వెస్తు! ఒక్కసారి ఆలోచించనీ! ఎవరేనా నా మీద అలా చిరాకు చూపిస్తే నేను వాళ్ళకి నా మీద చాల ప్రేమ వుందని అనుకుంటానా? ఏమో? మనిషినిబట్టి ఉంటుందేమో! వాళ్ళ హృదయం గురించి తెలిసి ఉంటే యిలాంటి చిన్న చిన్న కోపాలని లెక్కపెట్టను. కాని రాధకి నా హృదయం తెలుసా? మైళ్ళు దూరం సువాసనని యిచ్చే హృదయం కాదూ నాది, అందుకని మరీ బాగా తెలుసు నా హృదయం గురించి రాధకి. వెధవ వూహాలూ నేనూను. రాధకి ఆనందంగా ఉండడానికి నేనేం చెయ్యాలి? ఏయ్! జస్ట్ ఎ మినిట్! అసలు రాధ ఆనందంగా లేదని ఎందుకనుకోవాలి నేను?

ఆ రోజు అయింది జ్ఞాపకం లేదా? ఇంటికి రాధ ఫ్రెండ్ విజయ వచ్చినప్పుడు నే నెందుకో రాధ మీద ఎగిరేను. ఎందుకూ? జ్ఞాపకం రావడంలేదు. పోనీలే! కాని వచ్చాయి వాళ్ళున్నారనేనా చూడకుండా నేను కోపం చూపించడం! రాధ కెలా ఉండి ఉంటుంది. ఎంతో బాధ పడి ఉంటుంది. ఛీ! నేనూ నా బుద్ధి మార్చుకోను. నా కెంత బాధని పించిందో తరవాత. రాధ గురించి తెలిసి నుండీ నేనిలా ఎందుకు ప్రవర్తిస్తాను అప్పుడప్పుడు? రాధా! రాధా! మై డార్లింగ్! మై లవ్!

ఒక పని చేస్తాను. ఈసారి కోపం వచ్చినప్పుడు మాట్లాడేముందు యాభై లెక్కపెడతాను. ఈలోగా మామూలుగా అయిపోతానుగా. అబ్బ! తలచుకుంటే నాకే భయమేస్తోంది. కోపం వచ్చినప్పుడు ఎంత దారుణంగా మాట్లాడుతానో నేను. రాధ ఎంత హర్ట్ అవుతుందో! – భగవాన్,


జీవితం ?


రాజాని చూస్తే నిజంగా అసూయగా ఉంటుంది నాకు. ఏ వగలూ, వ్రేలూ చేయించకపోయినా ఎప్పుడూ నవ్వుతూ, తృప్తిగా ఉంటారు ఆయనా, ఆతని భార్యాను. అది అతని అదృష్టం. అతనికి కంపెనీ ఉద్యోగం కాకుండిగా, అందుకని హాయిగా వుంటారు. నేనూ కొనేస్తాను కారు కొన్ని ఏళ్ళుపోయాక. కాని పదిసేను వేలే నా కావాలి దానికి ఎలా ?

నేనేమైనా అనేటప్పటికి అలా విరుచుకు పడుతుందేం విజయ? నాలో ఏం తప్పుంది? తనేమైనా తప్పుచేస్తే చెప్పే హక్కూ, అధికారం నాకులేవా? నేను తననింతగా ప్రేమిస్తుంటే తను నన్ను అందులో సగమైనా ప్రేమించలేదా? నన్నెందుకు అర్థం చేసుకోదు విజయ? తన మంచికోసమేకదా నేను చెప్పేది. సెల్ఫ్ రియలైజేషన్ ఎప్పుడొస్తుంది విజయకి. 'మీ ప్రవర్తనవల్ల నేనెంతయినా బాధపడుతున్నానని మీరెప్పుడయినా ఆలోచించారా' అనడిగింది ఒకరోజు. నాకెంత బాధనిపించిందో. తను బాధపడడం నా కిష్టమా? తన ఆనందం కోసమేగా నే పడుతున్న కష్టమంతా! ఇంత స్వార్థంలో ఎందుకాలోచిస్తుంది విజయ? 'నా ప్రవర్తన వల్ల మీరేమయినా బాధపడుతున్నారా' అనకూడదూ? తనలో వున్న లోపాలని ముందు తెలుసుకుంటే మంచిది. ఛీ! అయినా ఇలా నేనంటే పట్టని వాళ్ళకోసం బుర్ర పాడుచేసుకోడం నా బుద్ధి పొరపాటు.

భార్యగా తను చేస్తున్నదేమిటి? అప్పుడప్పుడూ? అది వంట మనిషిని కుదుర్చుకున్నా చేస్తుంది. ఎందుకో విజయకంత స్వాతిశయం అర్థంకాదు. తను అందంగా వుంటాననే గర్వమా? అదే అయ్యుంటుంది. ఆరోజు తన ఫ్రెండ్ రాధ మా యింటికి వచ్చినప్పుడు నాముందే చెప్పింది: 'నన్ను చూడగానే- ఒప్పేసుకున్నారు ఈయన-నన్ను తప్ప ఇంకెవర్నీ పెళ్ళిచేసుకోనన్నారుట' అని తన అందాన్ని చూసి మోహించేనని అభిప్రాయమేమో! ఏమిటో ఆ అందం? నా తలకాయ అందం. మనసులో నిదో వెలితిగా ఉంది. భార్యాభర్తల మధ్య ఉండాల్సిన అనుబంధం ఇదిమాత్రం కాదనిపిస్తోంది. దీన్ని సరిచేసేమార్గం ఏమిటో తోచడం లేదు.

జీవితంలో మనిషిపొందే ఆనందం ఆత్మ విమర్శనమీద తనలోతనలమీద ఆధారపడి ఉంటుంది. తనగురించి మర్చిపోయి ఎదుటివాళ్ళనే మరామత్తు చేద్దామని, వాళ్ళ తప్పులు వెతికి చూపించడానికి ఆరాటపడే విజయ, సుధాలాంటి మనుష్యులకి ఏనాటి కాపురంలో కలుపుతూనే అనువవడానికి ఉంటూ, ఆత్మవిమర్శచేసుకుంటూ కొన్నిటిన్ని సంతోషించుకొనే రాధ, రాజా లాంటి వ్యక్తుల్ని ఎలాంటి కష్టాలైనా కదిలించలేవు. ఎలాంటి పరిస్థితులైనా వారి ఆనందాన్ని పోగొట్టలేవు. ●




● ● ●